క్లుప్తంగా

చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ



చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న ఏలూరు డీఎస్పీ శ్రీనివాసులు

ఉంగుటూరు: రానున్న ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, కోడిపందేలు, పేకాట తదితర అసంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఏలూరు డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం చేబ్రోలు పోలీస్‌స్టేషన్ ఆయన శనివారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలపై రాజీ లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. భీమడోలు సీఐ బీబీ రవికుమార్, నిడమర్రు ఎస్సై, చేబ్రోలు ఎస్సై స్వామి ఉన్నారు.

రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం



వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

పెదపాడు: పంటల సాగుకు కావాల్సిన సాగునీరు అందించేందుకు చర్యలు చేపడతామని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ హామీ ఇచ్చారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని వ్యవసాయ పంటల దశలు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పంటల సాగుకు దశల వారీగా నీరు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆళ్ల సతీష్ చౌదరి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు మాట్లాడారు. నీటి ఎద్దడికి గురైన ప్రాంతాలను గుర్తించి సమాచారాన్ని అందించాలని వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా వ్యవసాయ శాఖ అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో తోటగూడెం ఎంపీటీసీ అక్కినేని గోపీ, బత్తుల ఏసురాజు గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యన్నారాయణ, ఏడీఏ సుబ్బారావు, మండల స్థాయి వ్యవసాయ మండలి సభ్యులు బీ శేఖర్, పీ గంగాధర్, వ్యవసాయ అధికారి ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడి

పెదవేగి : రెండు వేరువేరు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై పోలీసులు చేసిన దాడిలో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు పెదవేగి ఎస్సై ఎం లక్ష్మణ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పెదవేగి మండలం కొప్పులవారిగూడెంలో పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారంతో తన సిబ్బందితో కలిసి దాడి చేసిన ఎస్సైకు ఐదుగురి వద్ద నుంచి రూ.36,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం కూచింపూడిలో పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్టు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుంచి రూ.1,920 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు.

పేదల చెంతకు ప్రభుత్వ వైద్యం



గణపవరం: పిప్పర వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస్



పెదపాడు: ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ



దెందులూరు: కొవ్వలిలో మందుల కిట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు



భీమడోలు: పూళ్లలో వైద్య శిబిరంలో ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి



పెదవేగి : మందుల కిట్ అందజేస్తున్న ఎంపీపీ తాతా రమ్య, అధికారులు

గణపవరం: ప్రభుత్వం మెరుగైన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను నిర్వహిస్తోందని, ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గణపవరం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం గణపవరం మండలం పిప్పరలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ కాకర బేబీ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిర్మయి, తహసీల్దార్ పమ్మి లక్ష్మి, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, ఎంఈవో పి.శేషు, వైఎస్సార్ టీఎఫ్ జిల్లా నాయకుడు కాకర శ్యాంసన్, మండల ఉపాధ్యక్షురాలు నీతిపూడి వీరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరవల్లి దానమ్మ, పార్టీ నాయకులు ఐఎన్‌రాజు, ముత్యాల శ్రీను పాల్గొన్నారు. వైద్యులు పులపర్తి సంతోష్, కె.ప్రియాంక, నీహారిక వైద్య పరీక్షలు నిర్వహించారు. 300 మంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు. 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఐసీడీఎస్ సిబ్బంది పౌష్టికాహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు.

ప్రజారోగ్యమే పరమావధిగా వైద్య శిబిరాలు

భీమడోలు: ప్రజారోగ్యమే పరమావధిగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి అన్నారు. పూళ్లలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన 425 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వైద్యులు రమేష్, సాయి లక్ష్మి వైద్య సేవలందించారు. పీహెచ్‌సీ వైద్యులు బి.లీలాప్రసాద్, శ్రీలక్ష్మీలు పరీక్షలు చేసారు. వృద్ధులకు కళ్లజోళ్లను అందించారు. భీమడోలు తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఎంపీటీసీ గంటా శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం

పెదపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. శనివారం పెదపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. శిబిరంలోని వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. ఈకార్యక్రమంలో పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్‌చౌదరి, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, ఎంపీటీసీ కర్రె మరియమ్మ, నాయకులు గారపాటి బాస్కరరావు, కొత్తూరు విమలారావు, బత్తుల ఏసురాజు, గుణుపూరు మహేష్, రెళ్ల రమణ, చేపేని కృష్ణ పాల్గొన్నారు.

కొవ్వలిలో జగనన్న ఆరోగ్య సురక్ష

దెందులూరు: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా అధికారి కృపావరం, దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ అన్నారు. శనివారం కొవ్వలిలో సర్పంచ్ ఇంటేటి మధులత, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 676 మంది లబ్ధిదారులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు, కిట్లను జిల్లా అధికారి కృపావరం, వైద్యులు అందజేశారు. పోషకాహారంపై ఐసీడీఎస్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి గొల్లా వీరాస్వామి, మండల ఎంపీపీ గొల్ల నాగరాజు, వార్డు మెంబర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పెదవేగిలో..

పెదవేగి : జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా పెదవేగి మండలం భోగాపురంలో శనివారం వైద్యశిబిరం ఏర్పాటు చేసి, రోగులకు వైద్య, సేవలు అందించారు. వైద్యులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ మాధవి, డాక్టర్ మధుసూదనరెడ్డి, డాక్టర్ భార్గవి వైద్యసేవలు అందించారు. పెదవేగి ఎంపీపీ తాతా రమ్య ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రాజమనోజ్, సర్పంచ్ దిమ్మిటి నాగమల్లేశ్వరి, ఉపసర్పంచ్ అబ్బదాసరి రూతు, పార్టీనాయకులు దిమ్మిటి రమేష్, మరీదు బాలస్వామి, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, ఎంఈఓ2 అరుణ్‌కుమార్, ఆర్ఐ రామకృష్ణ, కార్యదర్శి ధర్మావతి పాల్గొన్నారు.

విద్యార్థులకు దేశభక్తి గీతాలాపనపై శిక్షణ

పెదవేగి : చిన్నారులకు దేశభక్తి గీతాలపై ఆసక్తిని పెంపొందించాలని పెదవేగి శాఖా గ్రంథాలయ గ్రంథపాలకుడు తోట అరుణకుమార్ అన్నారు. దసరా సెలవులను పురస్కరించుకుని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం చిన్నారులకు దేశ భక్తిగీతాలాపనపై ఆయన శిక్షణ ఇచ్చారు.

ఉల్లాసంగా సాగిన చదవడం మాకిష్టం

భీమడోలు: భీమడోలు, గుండుగొలను, పూళ్ల శాఖా గ్రంథాలయాల్లో చదవడం మాకిష్టం శిక్షణ తరగతులు శనివారం ఉల్లాసభరితంగా సాగాయి. జిల్లా కార్యదర్శి ఎం. శేఖర్‌బాబు ఆదేశాల మేరకు భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిన్నారులకు వివిధ అంశాల్లో శిక్షణనిస్తున్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ ఆధ్వర్యంలో వ్యాసరచన, శతక పద్యాల పోటీలను నిర్వహించారు. లైబ్రేరియన్లు డీఎస్‌బీ అమర్‌నాథ్, జి.నాగమణి, చిన్నారులు పాల్గొన్నారు.

చేబ్రోలులో రైల్వేగేటును ఢీకొన్న లారీ



చేబ్రోలులో లారీ ఢీకొని విరిగిన రైల్వేగేటు

ఉంగుటూరు: జాతీయ రైల్వేమార్గంలో శనివారం సాయంత్రం చేబ్రోలు రైల్వేగేటును లారీ ఢీకొంది దాంతో గేటు విరిగిపోయింది, చేబ్రోలు ఊరి నుంచి జాతీయ రహదారిపైకి లారీ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గేటు వేస్తుండటంతో లారీ ఢీకొంది. ఈకారణంగా చేబ్రోలు వైపు, జాతీయ రహదారి వైపు వాహనాలు ఆగడంతో ట్రాఫిక్ స్తంభించింది. రైల్వే అధికార్లు గేటును మరమ్మతులు చేయిస్తున్నారు.

బాలా త్రిపుర సుందరీదేవికి విశేష పూజలు



భీమడోలు: పూళ్ల, ఎంఎంపురం ఇలువేల్పు భవానమ్మ



పెదపాడు : వట్లూరులో లలితా త్రిపుర సుందరిగా అమ్మవారు



దెందులూరు: బాలా త్రిపుర సుందరీదేవి అలంకరణలో..

దెందులూరు: దసరా ఉత్సవాల్లో భాగంగా దెందులూరు తూర్పుకాపుల వీధిలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో విశేషాలంకరణ చేశారు. శనివారం బాలా త్రిపురసుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గోపన్నపాలెంలోని దుర్గమ్మ ఆలయంలో, సీతంపేటలో గ్రామ సచివాలయం ఎదుట, కొవ్వలిలో బస్టాండ్ సెంటర్ వద్ద అమ్మవారికి విశేషాలంకరణ చేసి పూజలు నిర్వహించారు.

అమ్మవారికి విశేష పూజలు

భీమడోలు: మండలంలోని భీమడోలు, గుండుగొలను, కురెళ్లగూడెం, పూళ్ల, ఎంఎంపురం, నరేడ్లగూడెం ఆలయాల్లో అమ్మవార్లు శనివారం గాయత్రీదేవి, లలితా త్రిపుర సుందరి, దుర్గాదేవిగా అవతరాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. గుండుగొలనులో ఆలయంలో భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పూళ్ల, ఎంఎంపురం గ్రామాల ఇలువేల్పు భవానమ్మ లలితా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గుండుగొలనులోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో, కురెళ్లగూడెంలో కనక దుర్గాదేవి ఆలయంలో దసరా మహోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.

దుర్గాదేవిగా దర్శనమిచ్చిన రాట్నాలమ్మ

పెదవేగి : దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పెదవేగి మండలం రాట్నాలకుంట శ్రీరాట్నాలమ్మవారు శనివారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. రాట్నాలమ్మవారిని భక్తులు విశేష సంఖ్యలో దర్శించుకుని పూజలు నిర్వహించారు.

లలితా త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు

పెదపాడు: మండలంలోని వట్లూరులో ప్రసిద్ధి చెందిన అంబికా దేవి ఆలయంలో అమ్మవారిని శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరి అమ్మవారిగా అలంకరించి పూజలు చేశారు. త్రిపుర సుందరీ దేవి అమ్మవారికి పసుపు కుంకుమలతో అభిషేకం, కుంకుమ పూజలు చేసారు. సాయంత్రం మహిళలు లలితా సహస్ర పారాయణ చేసారు. ఏర్పాట్లను అంబికా ప్రసాద్, అంబికా కృష్ణ పర్యవేక్షించారు.

పెదపాడులో అయ్యప్ప భజన

పెదపాడు: రామచంద్రపురంలో రాముల వారి ఆలయం వద్ద దుర్గమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు రెళ్ల రమణ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. ఏలూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, రెడ్డి సతీష్, చేపేని కృష్ణ పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలి



చేబ్రోలు వైఎస్సార్ సీపీ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచి కరణం బుజ్జి

ఉంగుటూరు: రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీని గెలిపించాలని సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి అన్నారు. శనివారం చేబ్రోలులో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్తా బుజ్జి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాపారావు బాబ్జి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. మాజీ సర్పంచి, పార్టీ నాయకుడు కరణం బుజ్జి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అధిక నిధులు ఎమ్మెల్యేతో మాట్లాడి తీసుకువచ్చామని, ప్రజలంతా పార్టీకి అండగా ఉండాలని కోరారు. మేజరు డ్రెయిన్లు, సీసీ రహదార్లు నిర్మించామని, జిల్లాలోనే పేరుగాంచిన జగనన్న కాలనీ నిర్మింపచేసి పేదలకు ఇళ్ల ఇచ్చామని బుజ్జి అన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు మనసాల నాగమణి, రాయి లక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు షాజహాన్, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ముత్తా బుజ్జి, సచివాలయ కన్వీనర్ దుపకుల లోవరాజు, అప్పాలరాజు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల గుర్తింపు



గోపినాథపట్నంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న సర్పంచి విష్ణుమూర్తి

ఉంగుటూరు: ఉపాధి హామీలో 35 పనులు గుర్తించినట్లు సర్పంచి పుత్సకాయల విష్ణుమూర్తి వెల్లడించారు. రైతులు అవసరాలకు అనుగుణంగా పనులు గుర్తించినట్లు విష్ణు చెప్పారు. శనివారం గోపినాథపట్నంలో ఉపాధిహామీ పనల గుర్తింపుపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సర్పంచి విష్ణుమూర్తి మాట్లాడుతూ అధిక సంఖ్యలో పనులు గుర్తించాలని తద్వారా అందరికీ ఉపాధి లభిస్తుందని అన్నారు. రైతులకు ఉపయోగపడే పంట బోదెల్లో పూడిక తీత పనులు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో సచివాలయ కన్వీనర్ గంటా లక్ష్మణరావు, ఉపాధి హామీ టెక్నికల్ సహాయకుడు ప్రసన్నకుమార్, కార్యదర్శి ఎ.నాగరాజు, సచివాలయ కార్యదర్శి బ్రహ్మానందరావు, అంగన్‌వాడీ, మేట్లు పాల్గొన్నారు.

పోతునూరులో సీసీ రోడ్డు నిర్మాణం



పోతునూరులో సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దెందులూరు: పోతునూరులో శనివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ చైర్మన్ రమాదేవి డీఎస్‌వీ ప్రసాద్, ఎంపీటీసీ సున్నా నరేష్, రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు తలారి రామకృష్ణ పనులను పూజలు చేసి ప్రారంభించారు. పోతునూరు శివారు ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నిధులు మంజూరు చేయడంతో రోడ్ల నిర్మాణం ప్రారంభిస్తున్నట్టు స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్దా అర్జున, రవిబాబు, రమేష్ ఉన్నారు.